
# మిడ్జిల్ పోలీస్ స్టేషను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ జానకి



మహబూబ్ నగర్  జిల్లా ఎస్పీ  జానకి శుక్రవారం మిడ్జిల్ పోలీస్ స్టేషన్ సందర్శించి వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది విధులు, రికార్డులు, పరిసరాలను పరిశీలించారు.




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
శనివారం 28 జూన్ 2025 పేజీలు : 10


# కందనూలు మున్సిపాలిటీలో
# కంపు కొడుతున్న కాలనీలు

ప్రతి వార్డులో లోపించిన పారిశుధ్యం.. పొంచి ఉన్న సీజనల్ వ్యాధుల ముప్పు

కలుషిత,నీరు అపరిశుభ్రత వాతావరణం.. ఆసుపత్రుల పాలవుతున్న పట్టణ ప్రజలు

ఖాళీ స్థలాలే డంపింగ్ యార్డులు.. కంపు కొడుతున్న ఉర్దూ మీడియం పాఠశాల రోడ్డు

నాగనూలు,శ్రీ పూర్ రోడ్లలో పేరుకుపోతున్న చెత్త.. దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

పట్టించుకోని మున్సిపల్ అధికారులు


2








# పిల్లలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవు

నారాయణపేట జిల్లాలో పిల్లలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ హెచ్చరించారు.అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్-11 కి సంబంధించి కన్వర్జేన్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది.




# జీజీహెచ్, మెడికల్ కళాశాలలను సందర్శించిన రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ డైరెక్టర్, కలెక్టర్

ల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ప్రభుత్వ వైద్య కళాశాలలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజి మానిటరింగ్ కమిటీరాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సంచాలకులు వాసం వెంకటేశ్వర్ రెడ్డి, కలెక్టర్ విజయేందిర బోయి లు శుక్రవారం సందర్శించారు. వివిధ విభాగాలను సందర్శించి అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు.



# కందనూలు మున్సిపాలిటీలో కంపు కొడుతున్న కాలనీలు





- -ప్రతి వార్డులో లోపించిన పారిశుధ్యం
- -పొంచి ఉన్న సీజనల్ వ్యాధుల ముప్పు
- -కలుషిత,నీరు అపరిశుభ్రత వాతావరణం
- -ఆసుపత్రుల పాలవుతున్న పట్టణ ప్రజలు
- -ఖాళీ స్థలాలే డంపింగ్ యార్డులు
- -కంపు కొడుతున్న ఉర్దూ మీడియం పాఠశాల రోడ్డు
- -నాగనూలు,శ్రీ పూర్ రోడ్లలో పేరుకుపోతున్న చెత్త
- -దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- -పట్టించుకోని మున్సిపల్ అధికారులు



**నాగర్ కర్నూల్ : 27 జూన్** ప్రజా జ్యోతి నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది,కాళీ ప్రదేశాలలో చెత్త కుప్పలు డంపింగ్ యార్డ్ లను తలపిస్తున్నాయి, అయినా మున్సిపల్ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.-ప్రధాన రహదారుల పక్కనే చెత్తకుప్పలు:- తడి పొడి చెత్తను వేరుచేసి చెత్త వాహనాలలో వేయాలని ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసి చెత్తను తరలించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మున్సిపల్ అధికారులు చెబుతున్నారు.మరోపక్క ప్రధాన రహదారుల పక్కన చెత్తకుప్పలు గుట్టలుగా పేరుకుపోతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని,రోడ్డు వెంట వెళ్తుంటే చెత్తకుప్పలనుండి వస్తున్న దుర్వాసన భరించలేక ముక్కు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి రావడంతో అధికారుల తీరుపై పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. -సీజనల్ వ్యాధుల భయం?ర్షాకాలం ప్రారంభం కావడంతో ఎప్పటికప్పుడు చెత్తను తొలగించకపోవడంతో పారిశుధ్యం లోపించి సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని,డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్తతో దుర్వాసన వస్తుందని దోమలు,ఈగలు అభివృద్ధి చెంది సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నామని సమస్యలను పట్టించుకోవాల్సిన మున్సిపల్ అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రజలు మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించాలని,ఖాళీ స్థలాల్లో చెత్తను వేయకుండా చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. -పారిశుధ్యం పై పట్టింపు ఏది? జనావాసాల మధ్య ఖాళీ స్థలాలలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు,వ్యర్థాలతో దోమలు, ఈగలు ప్రాణాంతక వైరస్ కు,సీజనల్ వ్యాధులకు అవాసాలుగా మారుతున్నాయి.రోజుల తరబడి వర్షపు నీరు నిల్వ ఉండడంతో లార్వా పుట్టుకొచ్చి దోమల బెడద అధికమైందని,దోమల నివారణకు ఏటా లక్షల రూపాయలు ప్రభుత్వ నిధులను ఖర్చు చేస్తున్నా పరిస్థితి మెరుగుపరకపోవడంతో విమర్శలు వస్తున్నాయి. -వీడని చెత్త సమస్య చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయొద్దని చెప్పే మున్సిపల్ అధికారులే రోడ్ల వెంట ఊడ్చిన చెత్తను,డ్రైనేజీల నుంచి సేకరించిన చెత్తను తీసుకువచ్చి ఇండ్ల మధ్య,ఖాళీ స్థలాలలో,రోడ్ల పక్కన వేస్తున్నారు.ఫలితంగా చెత్తతో దుర్వాసన వెదజల్లడంతో ఇబ్బందులు పడుతున్నామని ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి సేకరించిన చెత్తను ఖాళీ స్థలాల లో వేయకుండా డంపింగ్ యార్డ్ కు తరలించారని కోరుతున్నారు.

## ప్రైవేట్ రంగలో రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో పెట్టాలి

**హైదరాబాద్ :** ప్రైవేట్ రంగలో రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో పెట్టాలని సోషలిస్ట్ కూటమి జాతీయ కార్యదర్శి యల్, జైబాబు డిమాండ్ చేసారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన తెలంగాణ కూటమి రాష్ట్ర కమిటీ సమావేశంలో జైబాబు మాట్లాడుతూ జులై 21నుండి జరుగు వర్షాకాలసమావేశాల్లో బిల్లు తక్షణమే పెట్టాలని, అనేక దశాబ్దాలుగా వివిధ పార్టీల ఎంపి లు ప్రై వేట్ రిజర్వేషన్ బిల్లు పై పట్టు పట్టినా తిరస్కరణకు గురైందన్నారు బిఇ, బిబి, సీఎిఇ, వఎిఇ, లు ఎన్నో సంవత్సరాలనుండి సామాజిక, ఆర్థిక రంగాల్లో అవకాశల్లో సమాన ప్రాధాన్యం కోసం న్యాయం కోసం పార్లమెంట్ లోపల బైటా పౌర సమాజపక్షంగా పెద్దఎత్తున ఉద్యమం సోషలిస్ట్ పార్టీలు, కమ్యూనిస్ట్ లు ప్రజాసంఘాలనేతలు దేశావ్యాప్తంగా పోరాడుతున్న సంగతి దేశ ప్రధాని మోడీ ద్రుష్టి కి మరోసారి తెస్తూ తీబబ, ఎతీజూ, కాంగ్రెస్, తో సహా ప్రాంతీయ పార్టీలు ఈ న్యాయమైన డిమాండకోసం, కొన్ని రాష్ట్రాలు జర్ఖండ్,, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, పంజాబ్, హర్యానా, కర్ణాటక 371ఆర్టికల్ తో ఉన్న అవకాశలతో చట్టాలు చేసిన సంగతి ప్రధాని గుర్తించాలన్నారు, హర్యానారాష్ట్రం ప్రై వేట్ రిజర్వేషన్ కల్పన చట్టం పై హైకోర్టు నిలుపుదలచేసిన దేశావ్యాప్తంగా అన్ని రాష్ట్రాల యూవత స్థానిక కోట భూమి పుత్రులుగా మూడింటా రెండు వంతులమంది కేంద్ర ప్రభుత్వమే ప్రైవేట్ రంగాన్ని బ్యాలెన్స్ చేసి చట్టం తీసుకు రావాలని స్వేచ్ఛ సమానత్వాలకు, రాజ్యంగ ఉల్లంగణలు లేకుండా చట్టం చేయాలని సోషలిస్ట్ కూటమి డిమాండ్ చేస్తుందన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే ప్రై వేట్ రంగమే కీలకమన్నారు, చైనాను మించి భారత్ జనాభా పెరుగుతున్నా 94%ప్రజలు అనార్గ నైజడ్ సెక్టర్ లో పనిచేస్తున్నారని ఇక్కడ కార్మికులు శ్రమ దోపిడీకి, యాజమాన్య దోపిడీకి గురై తీరని అన్యాయం జరుగుతుందని ప్రెయివేట్ సంస్థలను అందులో కార్మికులను గుర్తించే చర్యపై ముందుగా పార్లమెంట్ లో చర్చ పెట్టాలని కోరారు. ప్రభుత్వం వద్ద ప్రభుత్వ, ప్రెయివేట్ లో కార్మికులు 10,720,000కోట్లలో ఉన్నా చట్టం వస్తే 18కోట్ల మంది దేశ 'యువత ఒక్కసారిగా లబ్ది పొందుతారని అందులో మొతంగా పెద్దఎతున్న బిఇ బబి, నీసీఎిఇ, వఎిఇ లే లబ్ది చేకూరుతుంది అన్నారు, అధిక శ్రమ ఉత్పత్తి ఉన్నా కార్మికులకు సరైన వేతనాలు పిఎఫ్ గ్రాడ్యూటీ నూతన పెన్షన్ అందటం లేదన్నారు తెలంగాణ భూమి పుత్రులకు స్థానిక చదువు కున్న యువతకు విద్యా, ఉపాధి, ఆర్థిక రంగాల్లో సామాజిక న్యాయం జరగాలంటే పార్లమెంట్ నుండి రావాల్సిన చట్టం పై అన్ని పార్టీల ఎంపి లకు సిఎం రేవంత్ రెడ్డి దిశ దశ నిర్దేశం చేసి వర్షాకాలపార్లమెంట్ సమావేశాల్లో దగ్గరుండి ఎంపిలతో పట్టు పట్టి చర్చకు తెరలేపాలని ప్రైవేట్ రిజర్వేషన్ చట్టమ్ తెచ్చి తెలంగాణ అస్థిత్వాన్ని కాపడాలన్నారు,

# రేవంత్ సర్కార్‌పై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజం

హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో దళితుల పట్ల చూపిస్తున్న వివక్షపై ఆర్ఎస్పీ మండిపడ్డారు. మంచిర్యాల జిల్లా భీమారం మండలం పోలంపల్లికి చెందిన నక్క సనా, వేణు దంపతులకు ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్‌ను ఆపేసిన ఘటనపై ఆర్ఎస్పీ తీవ్రంగా స్పందించారు. అంటే మీ ఏఐ లాంగ్వేజ్ మోడల్‌లో వాట్సాప్‌లో బీఆర్ఎస్ స్టాటస్ పెట్టుకుంటే, ఎస్సీలైతే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనవసరం లేదని షరతులు విధించి ప్రోగ్రాం తయారు చేసింద్రన్న మాట! మరీ ఇంత చిల్లర పాలనా? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు.

**అసలేం జరిగిందంటే..?**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీతోపాటు కేసీఆర్ ఫొటో వాట్సాప్ స్టేటస్ పెట్టినందుకు బుధవారం మంత్రి వివేక్ నిర్వహించే కార్యక్రమంలో తనకు ఇవ్వాల్సిన ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్‌ను ఆపేసినట్టు మంచిర్యాల జిల్లా భీమారం మండలం పోలంపల్లికి చెందిన నక్క సనా %-% వేణు దంపతులు ఆవేదన వ్యక్తంచేశారు. గురువారం ఉదయం పోలంపల్లిలోని తమ గుడిసె ముందు మాట్లాడారు. ఎస్సీ మాదిగ అయినందునే వివక్ష చూపి ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్ ఇవ్వలేదని ఆరోపించారు. ఈ విషయమై ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి పంచాయతీ కార్యదర్శి సృజనను కలిస్తే.. మంత్రి పీఏ ప్రొసీడింగ్ ఆపేయమని చెప్పారని, బీఆర్ఎస్ స్టేటస్‌లు ఎందుకు పెడుతున్నారని పంచాయతీ కార్యదర్శి పేర్కొనడంతో వారు కంగుతిన్నారు. వాట్సాప్ స్టేటస్ పెట్టడం వల్లే మంత్రి పీఏకు ఫిర్యాదు వెళ్లిందని, అందుకే ప్రొసీడింగ్ ఇవ్వడం లేదని ఆమె తెలిపినట్టు వారు వెల్లడించారు. సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం అర్హులందరికీ ఇందిరమ్మ ఇవ్వాలని చెప్తున్నారని, ప్రజాపాలన అంటే ఇదేనా? అని వారు ప్రశ్నించారు. ప్రొసీడింగ్ ఇవ్వకపోతే ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు.



# కాంగ్రెస్ తోనే నిరుపేదల సొంతింటి కల సహకారం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

**జడ్చర్ల : జూన్ 27 (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో నిరుపేదలు సొంతిల్లు నిర్మించుకోవాలనే నిరుపేద దశాబ్దాల కలను కాంగ్రెస్ పార్టీ వారి కళలను సహకారం చేస్తుందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు శుక్రవారం జడ్చర్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జడ్చర్ల మున్సిపాలిటీలోని ఎనిమిదో వార్డుకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరైన ఇంటి నిర్మాణం ప్రొసీడింగ్లను వార్డు కౌన్సిలర్ చైతన్య చౌహాన్ కుమ్మరి రాజుతో కలిసి లబ్ధిదారులకు ఎమ్మెల్యే ప్రొసిడింగ్లను అందజేశారు. నిరుపేదలు సొంత ఇల్లు నిర్మించుకునేందుకు నాడు ఇందిరమ్మ ఇండ్ల జాగాలు ఇచ్చి ఇండ్లు నిర్మాణాలు చేసి ఇస్తే నేడు రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నిరుపేద సొంతింటి నిర్మాణం కొరకు ఐదు లక్షలు మంజూరు చేస్తూ ప్రొసీడింగ్లను అందజేయడంతో పాటు ఇండ్ల నిర్మాణం చేసుకుంటున్న వారికి డబ్బులు కూడా అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని కాంగ్రెస్ అంటేనే నిరుపేదల పక్షపాతి అని అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు అందుతుందని ఎమ్మెల్యే



పేర్కొన్నారు ఈ సందర్భంగా ఇండ్ల ప్రొసీడింగ్లు అనుకున్న లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కు ఇండ్ల మంజూరు చేయించిన ఇందిరమ్మ కమిటీ సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో తొమ్మిదో వార్డు కౌన్సిలర్ చైతన్య చౌహాన్ పదవ వార్డ్ కౌన్సిలర్ కుమ్మరి రాజు మాజీ వార్డు సభ్యులు భాస్కర్ రెడ్డి కొవ్వూరు కృష్ణారావు ఫహద్ లబ్ధిదారులు స్నేహ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పి,వై,ఎల్ విద్యార్థి సంఘ నాయకులపై ప్రైవేటు స్కూళ్ల డ్రైవర్లు దాడి

-విద్యార్థి సంఘ నాయకులు ప్రైవేట్ స్కూళ్లపై ప్రశ్నిస్తే దాడుల

-అమాయకులైన విద్యార్థి తల్లిదండ్రుల నుంచి వేలకు వేలు డబ్బులు వసూలు చేస్తూ ఉంటే చూస్తూ ఊరుకోవాలా

-విద్య అందించేదేమో కానీ విద్యనే ముసుగులో సంపాదనకు లోనైన ప్రైవేటు స్కూల్ యజమాన్యులు

-ఇలాంటి ప్రైవేటు స్కూల్ యజమానులపై కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలి

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 27:** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం ఐజ మండల కేంద్రంలో శుక్రవారం ప్రవేట్ పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘం నాయకులు ఫిర్యాదు చేస్తే పివైఎల్ జిల్లా అధ్యక్షుడు బీరెల్లి దానయ్య,జిల్లా కార్యదర్శి హరీష్ పైన దాడి శ్రీ కృష్ణవేణి పాఠశాల యాజమాన్య ప్రోత్బలంతో అక్కడున్నటువంటి డ్రైవర్లు యువజన సంఘాల నాయకులపై ముక్కుమ్మడిగా దాడి చేయడం జరిగింది శ్రీ కృష్ణవేణి స్కూలు యజమాని మధుసూదన్ రెడ్డి ప్రోత్బలంతోనే ఈ దాడి జరిగింది. ప్రగతిశీల యువజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్ష



కార్యదర్శులు బీరెల్లి దానయ్య,హరీష్ మాట్లాడుతూ..అక్రమంగా విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేస్తే, అక్కడున్నటువంటి శ్రీ కృష్ణవేణి పాఠశాల యజమాని ప్రోత్బలంతో శుక్రవారం యువజన సంఘాం నాయకులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఈ దాడిని తీవ్రంగా ఖండించడం జరిగింది.ఈ దాడి కి ప్రోత్సహించిన శ్రీకృష్ణవేణి కరస్పాంటెడ్ మధుసూదన్ రెడ్డి,వారి డ్రైవర్స్ పై ఎస్సి,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఐజ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.

# పిల్లలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవు

:జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్27:**నారాయణపేట జిల్లాలో పిల్లలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ హెచ్చరించారు.అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్-11 కి సంబంధించి కన్వర్జెన్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది.ఈ మీటింగ్ లో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్ ,జిల్లా బాలల సంరక్షణ విభాగం , లేబర్ డిపార్ట్మెంట్ సంక్షేమ సమితి మొదలైన లైన్ డిపార్ట్మెంట్స్ తో చైల్డ్ అండ్ అడాలసెంట్ లేబర్ రెస్క్యూ ప్రోగ్రాం లో బాగంగా జూలై 1-2025 నుండి జూలై 31-2025 వరకు స్పెషల్ డ్రైవ్ లో ఎవరెవరు ఎలాంటి బాధ్యతలు నిర్వర్తించాలి అనే విషయాలపైన సంబంధిత డిపార్ట్మెంట్స్ కి దిశా నిర్దేశం చేయడం జరిగింది. అలాగే నెల స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం కి సంబంధించి యాక్షన్ ప్లాన్ ను తయారు చేయవలసిందిగా అలాగే పిల్లలను పనిలో పెట్టుకున్న




యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది.ఈ కన్వర్జెన్స్ మీటింగ్ లో డి.ఎస్.పి.లింగయ్య,డి సి ఆర్ బి, లేబర్ ఆఫీసర్ మహేష్ కుమార్, మెడికల్ డిపార్ట్మెంట్ సిబ్బంది,బాలల సంక్షేమ సమితి మెంబర్ రాద మేడం, జిల్లా బాలల సంరక్షణ విభాగ సిబ్బంది, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది మరియు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

# మాజీ డీఎంహెచ్ఓ సౌభాగ్య లక్ష్మీ అక్రమాలు,ఆస్తులపై సీబీఐకి పిర్యాదు చేస్తాం!



చుట్టాలు మంత్రులైతే అవినీతి పరులకు పోస్టింగులిస్తారా?

అవినీతి మయంగా మారిన ముఖ్యమంత్రి సొంత జిల్లా

అవినీతి అధికారులకు అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ

బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి 27 జూన్ (ప్రజా జ్యోతి)** ముఖ్యమంత్రి సొంత జిల్లా నారాయణ పేట లో కాంగ్రెస్ పార్టీ నాయకులు అవినీతి అధికారులకు అండగా నిలుస్తున్నారని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బొదిగెలి శ్రీనివాస్ ఆరోపించారు. శుక్రవారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ వైద్య అధికారి అవినీతి,అక్రమ ఆస్తులపై సీబీఐ కి పిర్యాదు చేస్తామని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) గా ఉండి తీవ్రమైన అవినీతి,అక్రమాలకు పాల్పడి రెండు సార్లు సరెండర్ అయిన డా" సౌభాగ్య లక్ష్మికి మళ్ళీ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్ఎంఓ గా పోస్టంగు ఎలా ఇస్తారని ప్రశ్నించారు.సొంత చుట్టాలు మంత్రులైతే అవినీతి అధికారులకు పోస్టింగులు ఇస్తారా అంటూ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో అధికార పార్టీ నాయకులు అవినీతి అధికారులకు అండగా నిలుస్తున్నారని, జిల్లాను పూర్తిగా అవినీతి అక్రమాలకు అడ్డగా మార్చారని ఆరోపించారు. రాజకీయ అండదండలతో జిల్లాను అవినీతి మాయం చేస్తే తప్పకుండా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్తారన్నారు. తక్షణమే అవినీతి అధికారి సౌభాగ్య లక్ష్మిని జిల్లా ఆసుపత్రి ఆర్ఎంఓ బాధ్యతల నుండి తప్పి చాలని డిమాండ్ చేశారు.

# అర్బన్ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**ప్రభుత్వ పాఠశాల ప్రార్థనలో పాల్గొన్న కలెక్టర్** నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్27: నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల, అర్బన్ హెల్త్ సెంటర్ ను శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఉదయం 9:15 గంటలకు కలెక్టర్ స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు వెళ్లి ప్రార్థన లో పాల్గొన్నారు.ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. నిర్ణీత సమయానికి ఎంత మంది ఉపాధ్యాయులు పాఠశాలకు వచ్చారని ఆరా తీశారు.అనంతరం కలెక్టర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గల అర్బన్ హెల్త్ సెంటర్ ను తనిఖీ చేశారు. హెల్త్ సెంటర్ లో మొత్తం ఎంతమంది వైద్య సిబ్బంది పనిచేస్తున్నారని? ప్రస్తుతం ఎంతమంది ఉన్నారని అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.హాజరు రిజిస్టర్ ను చూసి ఇద్దరు మెడికల్ ఆఫీసర్లతోపాటు మరో ఐదుగురు స్టాఫ్ రాలేదని నిర్ధారించారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్27:నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రెస్ క్లబ్ లో బీసీ సంఘం నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ ఇప్పటికైనా ""స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు"" పెంచడం పట్ల కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర ప్రభుత్వానికి నిజమైన చిత్తశుద్ధి ఉంటే ముందు రాష్ట్రంలోని మంత్రి పదవుల్లో మరియు ఎమ్మెల్సీ పదవుల్లో, చైర్మన్ పదవుల్లో కాంగ్రెస్ పార్టీ మండల జిల్లా రాష్ట్రస్థాయి పదవుల్లో బీసీల నాయకులకు తగినంత మేరకు 42 శాతానికి తగ్గకుండా అవకాశాలు కల్పించి తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా భారతీయ జనతా పార్టీ నారాయణపేట జిల్లా అధికార ప్రతినిధి డిమాండ్ చేశారు. మైనార్టీలను మినహాయించి స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు వారి జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లు కల్పించడానికి భారతీయ జనతా పార్టీ నాటికి...నేటికి...ఏనాటికైనా సిద్ధంగా ఉందని తెలియజేశారు.ఆ మేరకు రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం ప్రకారం చట్టసభలలో గాని, స్థానిక సంస్థల ఎన్నికలలో కానీ బీసీ కులాలు మాత్రమే కానీ ఇతరులు కాదనే సత్యాన్ని రాష్ట్రంలోని బీసీ సంఘాలన్నీ తెలియజేసుకుని ఆ వేలకు కాంగ్రెస్ పార్టీ పైన రాష్ట్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం ప్రకారం బీసీ



కులాల కు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే"కొంద నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడి పోయింది" అనే వాదనగా బీసీల పరిస్థితి మారుతుందని అన్నారు. వివిధ ఎన్నికలలో బీసీల స్థానాలలో హిందూవేతరులు రాష్ట్ర వ్యాప్తంగా ముస్లిం, మైనారిటీలు రాజ్యాధికారానికి వస్తారని , బీసీల హక్కుల కొరకు రాష్ట్రంలోని బీసీ సంఘాలన్నీ ఐక్యంగా పోరాడవలసిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం ఉపాధ్యక్షులు వెంకటయ్య యాదవ్, కొడంగల్ తాలూకా అధ్యక్షులు మన్నె బస్వరాజ యాదవ్,జిల్లా యాదవ విద్యావంతుల వేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ నాగులు యాదవ్,జిల్లా యాదవ సంఘం కార్యవర్గ సభ్యులు మద్దూరి లాలప్ప యాదవ్,మద్దూరు మండల యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి సాయి కుమార్ యాదవ్,మండల యాదవ సంఘం కార్యదర్శి ఖాజీపూర్ కృష్ణ యాదవ్,యాదవ సంఘం యూత్ నాయకుడు పర్సపూర్ నరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మిడ్జిల్ పోలీస్ స్టేషను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ జానకి

జడ్చర్ల జూన్ 27 (ప్రజా జ్యోతి) మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ జానకి శుక్రవారం మిడ్జిల్ పోలీస్ స్టేషన్ సందర్శించి వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది విధులు, రికార్డులు, పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలను మర్యాదపూర్వకంగా సమర్థవంతంగా సేవలందించాలని శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని తెలిపారు ఇసుక అక్రమ రవాణా రౌడీ షీటర్లపై నిఘ పెంచాలని ప్రతి కేసు విచారణ నాణ్యతతో ఉండాలని సూచించారు ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు ప్రజల రక్షనే తమ లక్ష్యమని విజిబుల్ పోలీసింగ్ ను బలోపేతం చేయాలని




సూచించారు ఈ కార్యక్రమంలో సిఐ నాగార్జున గౌడ్ ఎస్ ఐ శివనాగేశ్వర నాయుడు పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు

# సబ్ ప్లాన్ నిధులు దళితుల అభివృద్ధికే ఖర్చు చేయాలి

**-డి.హెచ్.పి.ఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్**

నాగర్ కర్నూల్ : జూన్ 27 ప్రజా జ్యోతి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను వారి అభివృద్ధి కోసం ఖర్చు చేయకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పక్కదారి పట్టిస్తున్నాయని డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము భరత్ ఆందోళన వ్యక్తం చేశారు.శుక్రవారం తాడూరు మండల కేంద్రంలో తహసిల్దార్ కు డిహెచ్పిఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా కొమ్ము భరత్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గత 11 సంవత్సరాలుగా ఎస్సీ కార్పొరేషన్ నిధులు, సబ్సిడీ వాహనాలు ఇవ్వకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దళితులకు తీవ్ర అన్యాయం తలపెడుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.దళితులను ఓటు బ్యాంకు గా వాడుకోవడం తప్ప ఎలాంటి అభివృద్ధి కోసం చర్యలు చేపట్టడం లేదు అని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో 50% పైగా దళితులకు సెంటు భూమి లేదని బ్రతికినంత కాలం సంపద సృష్టించి పలు రకాలుగా కష్టపడుతున్న దళితులు చనిపోతే పూడ్చిపెట్టడానికి ఆరడుగుల గజాల స్థలానికి నోచుకోని పరిస్థితి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నదన్నారు.ప్రతి గ్రామంలో దళితులకు స్మశాన వాటికకు రెండు ఎకరాల భూమి కేటాయించి వసతులు కల్పించాలని అన్నారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అధికార యంత్రాంగం ఎస్సీ కార్పొరేషన్ నిధులు లబ్ధిదారులకు మంజూరు



చేయాలని, సబ్సిడీ వాహనాలు ఇవ్వాలని,జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులను అమలు పరచాలని, ఇందిరమ్మ ఇల్లు దళితులు అర్హులైన అందరికీ ఇవ్వాలని, కొత్త రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు మంజూరు చేయాలని,ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం పెంచి ఇస్తామన్నా పెన్షన్లు పెంచి ఇవ్వాలని అలాగే ప్రభుత్వ భూములు గైరాన్, సిఖం, దేవాలయ భూములు రాష్ట్రవ్యాప్తంగా కోటి 20 లక్షల ఎకరాల భూములు ఉన్నాయని వీటన్నిటిని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటికాశన్న,నాయకులు కొమ్ము లక్ష్మణ్, చంద్రయ్య, యాదయ్య, శాంతయ్య, గట్టయ్య, వెంకటయ్య, కృష్ణయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫిట్నెస్ లేని స్కూల్ బస్సులపై చర్యలు తీసుకోవాలి

**-ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆర్.టి.ఓ కు వినతి**



నాగర్ కర్నూల్ : జూన్ 27 ప్రజా జ్యోతి ఫిట్నెస్ లేని ప్రైవేట్ స్కూల్ బస్సులపై చర్యలు తీసుకోవాలని ఓవర్ లోడెడ్ బస్సులను సీజ్ చేసి ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రవేట్ పాఠశాల యాజమాన్యం పై చట్టపర చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగారుబాబు ఆధ్వర్యంలో శుక్రవారం చిన్నబాలునాయక్ కు వినతిపత్రం అందించారు.కార్యక్రమంలో శివ, ప్రసాద్,శివ శంకర్,వెంకట్ రెడ్డి,పాల్గొన్నారు.

## బి సి కాలనీలో కరెంటు లేక ప్రజల ఇబ్బందులు..

దేవరకద్ర జూన్ 27 ప్రజా జ్యోతి దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో స్థానిక రైల్వే స్టేషన్ బిసి కాలనీలో గత మూడు రోజుల నుంచి కరెంటు ఇబ్బందులతో ప్రజలు సతమతం అవుతున్నారని ఆ ప్రాంత మాజీ వార్డు సభ్యులు అరుణ సత్యనారాయణ శుక్రవారం ప్రజా జ్యోతి న్యూస్ కు తెలిపారు. అధికారులు గానీ నాయకులు గానీ ఎవరు స్పందించడం లేదని ఆయన ఆరోపించారు. రాత్రి సమయంలో బయటకు రావాలంటే వర్షాకాలం ఉన్నందుకు పాములు క్రిమి కీటకాలు తిరుగుతున్నాయని దానివలన అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి వెంటనే రైల్వే స్టేషన్ బీసీ కాలనీ కరెంటు సమస్యను పరిష్కారం చేయాలని ఆయన కోరుతున్నారు.

## పంద్రాగస్టులోపు దరఖాస్తులను పరిష్కరించాలి

**:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్27:నారాయణపేట జిల్లాలోని అన్ని మండలాలలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులలో రైతుల నుంచి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను ఆగస్టు 15 ( పంద్రాగస్టు) లోపే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. శుక్రవారం రాత్రి కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ట్రైని కలెక్టర్ ప్రణయ్ కుమార్ తో కలిసి అన్ని మండలాల తహసిల్దారులతో కలెక్టర్ భూభారతి పెండింగ్ దరఖాస్తుల పై సమీక్షించారు. మండలాల వారీగా ఎన్నెన్ని దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని తహసిల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు పరిష్కరించిన, తిరస్కరించిన దరఖాస్తుల పై చర్చించారు. 200 లోపు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వారం రోజుల్లో పరిష్కరించాలని, ఏదైనా క్రిటికల్ గా ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించి సలహాలు సూచనలు తీసుకోవాలని ఆమె సూచించారు. సమీక్షలో ఆర్డిఓ రామచంద్రనాయక్, అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

# జీజీహెచ్, మెడికల్ కళాశాలలను సందర్శించిన రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ డైరెక్టర్, కలెక్టర్

- అందుబాటులో ఉన్న సదుపాయాల పరిశీలన

**మహబూబ్ నగర్ జూన్ 27 ( ప్రజా జ్యోతి ప్రతినిధి ) జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ప్రభుత్వ** వైద్య కళాశాలలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజ్ మానిటరింగ్ కమిటీరాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సంచాలకులు వాసం వెంకటేశ్వర్ రెడ్డి, కలెక్టర్ విజయేందిర బోయి లు శుక్రవారం సందర్శించారు. వివిధ విభాగాలను సందర్శించి అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. ఆసుపత్రిలో ఐ.సీ.యు, ఆర్.ఐ.సీ.యు, ల్యాబ్, బ్లడ్ బ్యాంకు, టీ.హబ్ తదితర వాటిని తనిఖీ చేశారు. వైద్య కళాశాలలో ఫిజియాలజి, అనాటమీ, హెమటాలజి ల్యాబులు, లైబ్రరీ, లెక్చర్ హాల్, సెమినార్ లో తరగతి గదులు, బాలురు, బాలికల హాస్టల్ లు, డైనింగ్ హాల్, కిచెన్ ఇతర విభాగాలను సందర్శించారు. మౌలిక వసతులు పరిశీలించారు. వైద్య కళాశాలలో అధిపతులతో సమావేశమై అన్ని అంశాలపై కూలంకషంగా చర్చించారు. ఒక్కో విభాగం వారీగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, డాక్టర్లు, సిబ్బంది ఖాళీలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఇంకనూ కొత్తగా సమకూర్చాల్సిన సదుపాయాలు తదితర వాటి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) మార్గదర్శకాలకు అనుగుణంగా సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ మేరకు కొత్తగా ఏయే సదుపాయాలు, వైద్య పరికరాలు, యంత్రాలు అవసరం అన్నది గుర్తిస్తూ సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ నివేదికను అనుసరిస్తూ సదుపాయాల మెరుగుదల కోసం ప్రభుత్వానికి ఈ నెల 30 న ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు. ఆసుపత్రి, మెడికల్ కాలేజీల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా, తమ దృష్టికి తేవాలని సూచించారు. ప్రభుత్వ



ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా కృషి చేస్తోందని అన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా ప్రజలకు సంతృప్తికరంగా వైద్య సేవలు అందించాలని, ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకోవాలని సూచించారు. వైద్య కళాశాలలో జాతీయ మెడికల్ కౌన్సిల్ నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా అవసరమైన అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, సూచించారు. వైద్య విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ప్రొఫెసర్ లు, అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్లు, బోధనేతర సిబ్బంది ఉండాలన్నారు. ఆయా విభాగాలలో ఖాళీలు ఉంటే, వాటి వివరాలను సమర్పించాలని కళాశాల ప్రిన్సిపాల్ కు సూచించారు. వీరి వెంట మెడికల్ కలశాల డైరెక్టర్ డా.రమేష్, తెలంగాణ వైద్య మౌలిక సదుపాయాల సంస్థ ఈ ఈ రవీందర్ రావు,జనరల్ ఆసుపత్రి సూపరింటెండంట్ డా సంపత్ కుమార్ సింగ్ వైద్య విభాగాల అధిపతులు ఉన్నారు.

# ప్రభుత్వ భూమిని స్వాదినపరుచుకొని నేరుగా ఆసుపత్రికి రోడ్డు వేయిస్తా.

-జడ్చర్లను రెవెన్యూ డివిజన్ చేయాలని సీఎంను కోరా..!

-ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

-జడ్చర్ల లైన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

**జడ్చర్ల : జూన్ 27 (ప్రజా జ్యోతి)** జడ్చర్ల మున్సిపాలిటీలోని జాతీయ రహదారి పక్కలో ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు అక్రమంగా కొనుగోలు చేసిన ప్రభుత్వ భూమిని స్వాధీన పరుచుకొని జడ్చర్ల ఏరియా ఆసుపత్రికి జాతీయ రహదారి నుండి నేరుగా ఆసుపత్రికి రోడ్డు వేయిస్తానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు శుక్రవారం జడ్చర్ల కేంద్రంలో నిర్మించిన లైన్స్ సేవా కేంద్రంలో కొత్త భవనంది ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని భవనాన్ని ప్రారంభించారు జడ్చర్ల లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఎనలేని సేవలు అందిస్తూ ముందుకు సాగడం అభినందనీయమని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ అక్రమంగా కొనుగోలు చేసిన రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని వెనక్కి ఇస్తే మెయిన్ రోడ్ నుంచి ప్రభుత్వ ఆసుపత్రికి నేరుగా రహదారి సౌకర్యం ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు అలా ఇవ్వకుంటే కోర్టు ద్వారానైనా ఆ భూమిని స్వాధీన పరుచుకొని ఆస్పత్రికి నేరుగా రోడ్డు వేయిస్తామని అన్నారు అసైన్ భూమి కొనడం తప్పు అని దీనిపై తాను నోటీసులు ఇస్తే మాజీ ఎమ్మెల్యే మేనల్లుడు కోర్టుకు పోయి ఆపడం ఇంకా తప్పు అని పేర్కొన్నారు. జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే కు జడ్చర్ల ప్రజల మీద ప్రేమ ఉంటే ఆయన మేనల్లుడి నుండి జడ్చర్ల ప్రజల మేలుకోరి వెనక్కి ఇప్పియ్యాలని కోరారు. జడ్చర్లను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరానని గత ప్రభుత్వం హయాంలో జడ్చర్లను రెవెన్యూ డివిజన్ చేయకుండా ఊరుకొండను కల్వకుర్తిలో కలిపి కల్వకుర్తిని రెవెన్యూ డివిజన్ చేశారని దాని ప్రస్తుతం జడ్చర్లను




కొత్తకోట ను కలుపుకొని అయినా సరే జడ్చర్లను రెవిన్యూ డివిజన్ చేయాలని సీఎం ను విజ్ఞప్తి చేశానని తెలిపారు. మహబూబ్నగర్ జిల్లాలో విద్యాభివృద్ధి కోసం ట్రిబుల్ ఐటీ కళాశాల నవోదయ పాఠశాల సాంక్షన్ లో తన పాత్రను గుర్తు చేశారు పాత బస్టాండ్ మరమ్మతులు చేసి తిరిగి ప్రారంభించేందుకు ఆర్టీసీ అధికారులతో చర్చించినట్లు తెలిపారు గత ప్రభుత్వం తప్పిదం వల్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద సర్కులర్ సౌకర్యం లేకపోవడం వల్ల బస్సులకు ఇబ్బందులు వస్తున్నాయని దీనికి శాశ్వత పరిష్కారం చూపిస్తానని పేర్కొన్నారు డబుల్ బెడ్ రూమ్ ఇలా విషయంలో అక్రమాలు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని అర్హులైన పేదలకు ఇండ్లు అందజేస్తామని స్పష్టం చేశారు జడ్చర్ల మున్సిపాలిటీకి ఇప్పటికే మంజూరైన నిధులతో పాటు అదనంగా మరో 15 కోట్లు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత మార్కెట్ యార్డ్ చైర్మన్ జ్యోతి వైస్ చైర్మన్ రాజు గౌడ్ కౌన్సిలర్లు చైతన్య చౌహాన్ కుమ్మరి రాజు సతీష్ రిలయన్స్ కవ్ సభ్యులు కోటేశ్వరరావు మహేందర్ కుమార్ రెడ్డి డాక్టర్ రామ్ రెడ్డి జవహర్ బాద్మి శివకుమార్ కాల్వరాంరెడ్డి నటరాజ్ రవిశంకర్ లైన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నాగంపల్లి గ్రామానికి చెందిన యువతి అదృశ్యం



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్27: నారాయణపేట జిల్లా మద్దూరు మండలం నాగంపల్లి గ్రామానికి చెందిన అఖిల 18 సంవత్సరాలు గురువారం రోజు ఉదయం 10:30 గంటలకు వాళ్ళ అమ్మమ్మ ఊరు మొగల్ మడ్క గ్రామానికి వెళ్తానని చెప్పి ఇంట్లో నుండి వెళ్లిపోయి ఇప్పటి వరకు తిరిగి రాకపోయేసరికి వాళ్ళ అన్న గజ్జల నరేష్ యొక్క ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

## పట్టణాభివృద్ధి కి కృషి చేస్తా మున్సిపల్ కమిషనర్ జి.రవీందర్

**కోరుట్ల :** పట్టణ ప్రజల సహకారాలతో కోరుట్ల పట్టణాభివృద్ధికి కృషి చేస్తానని నూతన భాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ జి. రవీందర్ అన్నారు. ఇటీవల కోరుట్ల కమిషనర్ మారుతి ప్రసాద్ మంచిర్యాల కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం రవీందర్ కు కోరుట్ల మున్సిపల్ కమిషనర్ గా నియమించింది. ఈ మేరకు శుక్రవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. మున్సిపల్ అధికారులు కమిషనర్ ను పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మున్సిపల్ పరిధిలో నీరు, విధి దీపాలు, పారిశుధ్య సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తానని, మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి సాయశక్తులకు కృషి చేస్తానని ప్రజలు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో టిపిఎస్ ప్రవీణ్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, ఎన్రోల్మెంట్ ఇంజనీర్ మహేష్, సాయంత్రం ఇన్స్పెక్టర్ రాజేందర్ అశోక్, మెప్మా టిఎంసి శ్రీరామ్ గౌడ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలి

ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాలను పరిశీలించిన ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షుడు,ఎంపీడీవో

**కోరుట్ల :** పట్టణంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం మెరుగైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ రఫీ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.. శుక్రవారం ఆయన పట్టణంలోని ఉర్దూ మీడియం పాఠశాలను స్థానిక ఎంపీడీవో రామకృష్ణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అబ్దుల్ రఫీ మాట్లాడుతూ ఈ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు టాయిలెట్స్ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, మధ్యాహ్న భోజనం చేసేందుకు కిచెన్ తోపాటు డైనింగ్ హాల్ ను నిర్మాణం చేయించాలని ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు. పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనాలు అందించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు, ఎంఐఎం పార్టీ నాయకులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు

## నా భర్తను రప్పించండి

**ఖమ్మం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందులో ఒక ఎన్నారై పెళ్లి వివాదం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. భర్త నవీన్‌రెడ్డి తనను వేధిస్తున్నాడని.. తిరిగి అమెరికాకు తీసుకెళ్లడం లేదని భార్య దుబ్బాక శ్రావ్య ఆరోపించారు. సంతానం విషయంలో తనపై నిందలు వేసి వైద్య పరీక్షలు చేయించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసును విచారిస్తున్న ఇల్లెందు సీఐ సత్యనారాయణను నవీన్‌రెడ్డి తల్లిదండ్రుల ఫిర్యాదుతో ఐజీ సస్పెండ్ చేయడాన్ని శ్రావ్య తప్పుబట్టారు.